


# పరిశుభ్రతకై వారంలో ఒకరోజు శ్రమదానం చేయాలి..

జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ పింకేష్ కుమార్

4 లో..




# ప్రజాజ్యోతి

## వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

శుక్రవారం 26-09-2025 పేజీలు : 8


# రిజర్వేషన్లపై ఉత్కంఠ



వరంగల్, సెప్టెంబరు 25: స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లపై ఆయా పార్టీల్లో, ఆశావహుల్లో ఉత్కంఠ నెలకొంది. రిజర్వేషన్ల వ్యవహారం ఎటూ తేలకపోవడంతో ఎన్నికలు వాయిదా పడుతూ వస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఎన్నికల నిర్వహణకు అధికారులు ఏర్పాట్లు చేస్తుండగా ప్రభుత్వం కూడా రిజర్వేషన్ల ఖరారుపై దృష్టి సారించింది. రెండు రోజులుగా ఈ వ్యవహారంపై అధికార వర్గాలు కసరత్తు చేస్తున్నాయి. రిజర్వేషన్లు ఖరారైతే నెలాఖరులోగా జడ్పీటీసీ, ఎంపీటీసీ, గ్రామ పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ వెలువడే అవకాశముందన్న ప్రచారం జరుగుతోంది. దీంతో ఆశావహులు తమకు రిజర్వేషన్లు అనుకూలిస్తాయో లేదోనని ఉత్కంఠతో ఎదురు చూస్తున్నారు. జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల పాలక వర్గాల పదవీ కాలం 2024 ఫిబ్రవరి 1న ముగిసింది. 16 నెలల నుంచి పంచాయ తీలు ప్రత్యేక అధికారుల పాలనలో కొనసాగుతున్నాయి. జిల్లాలో ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు సైతం 2024 జూన్‌తో గడువు ముసిగింది. ప్రస్తుతం ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలను పునర్విభజన చేయగా ఈనెల 30లోగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలన్న హైకోర్టు ఆదేశాలతో ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది.

మిగతా 8లో...



### ప్రధాన అడ్డంకి రిజర్వేషన్లే..

స్థానిక సంస్థల ఎన్నికలు ఆలస్యమయ్యేందుకు రిజర్వేషన్ల వ్యవహారమే ప్రధాన అడ్డంకిగా మారింది. 2019 ఎన్నికల సందర్భంగా అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం 2018 గ్రామ పంచాయతీ చట్టాన్ని తీసుకువచ్చింది. ఈ చట్టం ప్రకారం జీపీల రిజర్వేషన్లు పదేళ్ల పాటు కొనసాగాలి. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక పంచాయతీరాజ్ చట్టాన్ని సవరించడంతో రిజర్వేషన్లు మారనున్నాయి. బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని నిర్ణయించడంతో ప్రభుత్వం రిజర్వేషన్లపై ఎలా ముందుకు వెళ్తుందో అనే ఉత్కంఠ నెలకొంది. ఎన్నికల్లో రిజర్వేషన్ విధానాన్ని ఖరారు చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. జడ్పీటీసీ, జడ్పీ చైర్మన్, ఎంపీటీసీ, ఎంపీపీ, సర్పంచ్, వార్డు సభ్యుల రిజర్వేషన్లపై అధికారులు కసరత్తు ప్రారంభించారు.



6

## ముగిసిన రాష్ట్రస్థాయి పందిళ్ళ శేఖర్ బాబు స్మారక నాటకోత్సవాలు

## 4.29 కోట్లతో ఎల్కతుర్తి జంక్షన్ అభివృద్ధి

### అభివృద్ధి పనులు ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్



హనుమకొండ /ఎల్కతుర్తి సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి): ఎల్కతుర్తి జంక్షన్ అభివృద్ధిని రూ. 4.29 కోట్ల వ్యయంతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దినట్లు రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గురువారం సాయంత్రం హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ (కుడా ) రూ. 4.29 కోట్ల నిధులతో నిర్మించిన ఎల్కతుర్తి జంక్షన్ అభివృద్ధి పనులను మంత్రి పొన్నం ప్రభాకర్, కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, హనుమకొండ, సిద్దిపేట జిల్లాల కలెక్టర్లు స్నేహ శబరీష్, హైమావతి, సిద్దిపేట అదనపు కలెక్టర్ గరీమ అగర్వాల్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్, కుడా వైస్ ఛైర్మన్ చాహత్ బాజ్ పాయ్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కొబ్బరికాయ కొట్టి శిలాఫలకాన్ని మంత్రి ఆవిష్కరించారు. అనంతరం స్విచ్ ఆన్ చేసి సెంట్రల్ లైటింగ్ ను మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు.

మిగతా 5లో...

## ఎస్సీ వర్గం మీద చిన్న చూపు ఎందుకు

**మాల మహానాడు జిల్లా నాయకులు మంచినీళ్ల హరిప్రసాద్**

**తరిగొప్పుల సెప్టెంబర్ 25 (ప్రజాజ్యోతి):** అక్కరాజుపల్లి గ్రామానికి గత 25 సంవత్సరాలుగా ఎస్సీ రిజర్వేషన్ లభించకపోవడంతో గ్రామ ఎస్సి సామాజిక వర్గం ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో 380 మంది ఎస్సీ ఓటర్లు ఉన్నప్పటికీ 2013. సంవత్సరం లో ఒక్క కుటుంబానికి ఎస్టీ రిజర్వేషన్ కేటాయించడం గమనార్హమని మాల మహానాడు జిల్లా నాయకులు మంచినీళ్ల హరి ప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు.1996లో ఎస్సీ రిజర్వేషన్ 2001లో బిసి మహిళా, 2006లో బిసి జనరల్, 2013లో ఎస్టీ, 2019లో అల్ జనరల్ రిజర్వేషన్ కేటాయించబడింది. 1996 తర్వాత నుంచి ఎస్సీ వర్గానికి ఒక్కసారి కూడా అవకాశం రాకపోవడం అన్యాయం అని విచారం వ్యక్తం చేశారు. ముఖ్యంగా 2013లో కేవలం 10 ఓట్లు కూడా లేని ఎస్టీ సామాజిక వర్గానికి రిజర్వేషన్ కేటాయించగా, 380 ఓట్లు కలిగిన ఎస్సీ వర్గాన్ని విస్మరించడం తీవ్ర అన్యాయమని వారు పేర్కొన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం న్యాయం చేసి, రాబోయే పంచాయతీ ఎన్నికల్లో మా గ్రామానికి ఎస్సీ రిజర్వేషన్ కేటాయించాలి. ఎన్నేళ్లుగా జరుగుతున్న అన్యాయాన్ని సరిదిద్దాలి. మేము కూడా సమాజంలో సమాన హక్కులు, అవకాశాలు పొందాలి. ఎస్సీ వర్గాలను రాజకీయంగా అణగదొక్కే పరిస్థితిని ప్రభుత్వం తొలగించాలి. మా హక్కు మాకు రావాలనే మా డిమాండ్‌ను విస్మరించకూడదు అని హరి ప్రసాద్ అన్నారు.గ్రామంలోని ఎస్సీ వర్గం ప్రజలు కూడా ఏకస్వరంతో ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకుని తమకు రావాల్సిన రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు.



## మహిళా బ్యాంకులో అట్ల బతుకమ్మ సంబరాలు



**నర్సంపేట/ప్రజాజ్యోతి:**
నర్సంపేట పాకాల మహిళా బ్యాంకులో ఐదవ రోజు అట్ల బతుకమ్మ సంబరాలు ఎంతో ఘనంగా సొసైటీ అధ్యక్షురాలు పెండెం రాజేశ్వరి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళా బ్యాంక్ అధ్యక్షరాలు రాజేశ్వరి మాట్లాడుతూ తెలంగాణలో మహిళలంతా ఒక్కచోట చేరి పూల బతుకమ్మలాడటం సంతోషంగా ఉందని అన్నారు . ప్రతిఏటా పాకాల మహిళా బ్యాంకులో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో మహిళా బ్యాంక్ కార్యదర్శి ఇమ్మడి పద్మ, గొర్రె రాధ,కీసరి విజయ, గండు శ్రీదేవి, గుడిశాల వనజ,నిర్మల, రాపాక మాణిక్యం,మండల పద్మ , గుడిశాల రజిత, పూజారి ప్రసన్న, పాలడుగుల అనిత, పెండెం స్పందన రాజ్యలక్ష్మి తో పాటు మహిళలు పాల్గొన్నారు.

## పోషణ మాసం కార్యక్రమం నిర్వహించిన

**అంగన్వాడి టీచర్ మైదం రమాదేవ**

**చెన్నారావుపేట సెప్టెంబర్ 25( ప్రజా జ్యోతి):**
చెన్నారావు పేట మండలం కోనాపురం గ్రామంలో అంగన్వాడి సెంటర్లో పోషణ మాసం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏపీఎం చెన్నారావు పేట మరియు అంగన్వాడ్ సూపర్వైజర్ కే రాధ, ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు
ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ జన్ శిరీష రాహుల్ కుందా సభావాట్ జ్యోతి మరియు ఆయా జంగలి రమ, ఏఎన్ఎం శ్వేత, ఆశ ఎమ్మడి అన్నపూర్ణ జన్ను రమాదేవి, గ్రామంలోని మహిళా సంఘాల సభ్యులు మహిళలు తదితరులు ఉన్నారు.



## ఎమ్మార్వో ఇక్బాల్ ను మర్యాదపూర్వకంగా కలిసిన కార్పొరేటర్ మరుపల్ల రవి

**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 25(ప్రజాజ్యోతి):**
ఇటీవల ఖిలా వరంగల్ మండల తహసిల్దార్ గా ఎండి ఇక్బాల్ బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా గురువారం 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి ఎమ్మార్వో ఇక్బాల్ ను మర్యాదపూర్వకంగా కలిసి పూల బోకే ను ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అన్న మరుపల్ల రవి మాట్లాడుతూ మండల పరిధిలో అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వం ఇచ్చు సంక్షేమ పథకాలు అందించుటకు కృషి చేయాలని కార్పొరేటర్ తహసిల్దార్ ను కోరారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు శెట్టి మోహన్, కుండె రాజు, తవటం నరసింహ లు ఉన్నారు.



## వరంగల్ జిల్లా బీజేపీ పార్టీ కార్యాలయంలో ఘనంగా పండిట్ దీనదయాళ్ జీ జయంతి వేడుకలు

**-దీన్దయాళ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళిర్పించిన మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మరావు**



**సంగెం,గీసుగొండ(ప్రజాజ్యోతి):**
భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో పార్టీ వ్యవస్థాపక సభ్యుడు,బీజేపీ పూర్వ జన సంఘ్ వ్యవస్థాపక సభ్యులు మొదటి జాతీయ ప్రధాన కార్యదర్శి పండిట్ దీనదయాళ్ జీ జయంతి కార్యక్రమం పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ శాసన సభ్యులు మర్తినేని ధర్మారావు పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించినారు.అనంతరం మాట్లాడుతూ..అంత్యోదయ,ఏకాత్మ మానవవాద సిద్ధాంత రూపకర్త,సంఘసంస్కర్త,అర్థశాస్త్రవేత్త,రాజకీయనాయకులు,భారతీయ జనతా పార్టీకి పటిష్ట పునాదులు వేసిన సమర్థులు,నమ్మిన సిద్ధాంతం కోసం ప్రాణాలను సైతం త్యాగం చేసిన మహానుభావుడు పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ జీ అని అన్నారు.వారిజయంతిసందర్భముగావారిఆశయాలను,ఆలోచనల ను ముందుకు తీసుకెళ్లడమే,వారికి ఘన నివాళులు అని తెలిపారు.అదేవిధంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్,రత్నం సతీష్ షా,వన్నాలా వెంకటరమణ బిజెపి స్టేట్ కౌన్సిల్ నెంబర్ గట్టిగప్పుల రాంబాబు పండిట్ జీకి నివాళులు అర్పించారు.అనంతరం మోడీ జన్మ దినం సందర్భంగా సేవ పక్షం లో భాగంగా తల్లి పేరు మీద ఒక్క మొక్క కిసాన్ మోర్చ అధ్యక్షుడు బైరి నాగరాజు ఆధ్వర్యంలో మొక్కలు నాటడం జరిగింది.తదుపరి స్థానిక ఉత్పత్తులను ప్రోత్సహించే కార్యక్రమంలో భాగంగా ఖాదీభండారును సందర్శించి కొనుగోలు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి సింగిరెడ్డి కృష్ణారెడ్డి పాల్గొని మేక్ ఇన్ ఇండియా వస్తువులనే వాడాలని అని మొక్కను నాటారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్,జిల్లా ఉపాధ్యక్షులు కనుకుంట్ల రంజిత్,ఎరుకుల రఘునా రెడ్డి,గడల కుమార్,ఓబిసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురళీకృష్ణ,సేవాపక్షం కో కన్వీనర్లు కర్నె రవీందర్,కొంతం సంగీత్,గట్టికొపుల రాంబాబు,జిల్లా కార్యాలయ కార్యదర్శి కంది క్రాంతి కుమార్,జిల్లా కోశాధికారి కూచన క్రాంతి కుమార్,ముంద్రాతి వెంకటేశ్వర్లు,అల్లి అజయ్ ,జెట్టింగ్ శివప్రసాద్,కారంపూడి ఉమేష్ నేత,జక్కన్న,తదితరులు పాల్గొన్నారు.

## వృత్తి విద్యపై అమీనాబాద్ మోడల్ స్కూల్ హెల్త్ కేర్ విద్యార్థులకు దసరా సెలవుల్లో ఇంటెన్షిప్

**చెన్నారావుపేట సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి):**
చెన్నారావుపేట మండలంలోని అమీనాబాద్ మోడల్ స్కూల్ మరియు జూనియర్ కాలేజీ దసరా సెలవుల్లో భాగంగా వృత్తివిద్య పై ఇంటెన్షిప్ కొరకు హనుమకొండ బాలసముద్రం, చక్రవర్తి హాస్పిటల్లో సీఈవో డాక్టర్.తరుణ్ గారి ఆధ్వర్యంలో అమీనాబాద్ మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కళాశాల విద్యార్థులకు వృత్తి విద్యపై పది రోజులపాటు ఇంటర్న్షిప్ కార్యక్రమాన్ని 21/09/2025 ఆదివారం రోజున ప్రారంభించారు. చదివిన దాని కంటే చూసి నేర్చుకోవడం వల్లే అధిక జ్ఞానాన్ని పొందవచ్చు అంటున్నారు. పాఠశాల రోజులతో పాటు సెలవు దినాల్లో ప్రత్యేక శిక్షణ అందించడం ద్వారా వారిలో నైపుణ్యత మరింత పెంపొందించే అవకాశం ఉందన్నారు. ఇందులో భాగంగా చక్రవర్తి హాస్పిటల్ హనుమకొండ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు 10 రోజులపాటు వృత్యాంతర శిక్షణ అందించి శిక్షణ అనంతరం సర్టిఫికెట్లు ఇవ్వడం జరుగుతుందన్నారు అమీనాబాద్ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ చిట్టా జ్యోతి కావున విద్యార్థులు సెలవుల్లోని సమయాన్ని శిక్షణ కోసం కేటాయించాలని సద్వినియోగం చేసుకొని విద్యలో ఉన్నంతగా రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అమీనాబాద్ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్.శ్రీమతి చిట్టా జ్యోతి ,ఒకేషనల్ హెల్త్ కేర్ ట్రైనర్ చెలమల్ల.రమ్యశ్రీ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# చెన్నారావుపేట మండల ప్రెస్ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



**చేన్నరావుపేట సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి):** ప్రెస్ కమిటీకి గౌరవ అధ్యక్షులుగా కూస సుదర్శన్ గూగులోతు అమ్రు నాయక్ లు అధ్యక్షుడిగా మహమ్మద్ సుభాన్ ఉపాధ్యక్షులుగా మల్లాడి వీరారెడ్డి, మధ్య బోయిన రమేష్ యాదవ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కోశాధికారిగా తొగరు బుచ్చిరెడ్డినీ ప్రధాన కార్యదర్శిగా చెలుకలపెల్లి రాజు కార్యదర్శిగా పోగుల అశోక్, జాటోత్ అనిల్ నాయక్ లు నియమితులైనారు. ఈ సందర్భంగా ప్రెస్ కమిటీ అధ్యక్షుడు మాట్లాడుతూ... ఉమ్మడి రాష్ట్ర పాలనలో టిడిపి ప్రభుత్వంలో ప్రాత్రికేయులను గుర్తించి ఇళ్ల స్థలాలను కేటాయించడం జరిగింది. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడినప్పటికీ పాత్రికేయులను గుర్తించకపోవడం బాధాకరమని తెలిపారు. ఇప్పటికైనా అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం పాత్రికేయులను గుర్తించి చిన్న పేపర్, పెద్ద పేపర్ అనే భేదాభిప్రాయాలు చూపకుండా తక్షణమే పాత్రికేయులకు ఇళ్ల స్థలాలను కేటాయించాలి అన్నారు. అలాగే ప్రతి పాత్రికేయుడి ఫ్యామిలీ కి హెల్త్ కార్డులను మంజూరు చేయాలి,నిజాలను నిర్భయంగా వెలికితీస్తూ కథనం రాస్తున్న విలేకరులపై జరుగుతున్న దాడుల పట్ల ప్రభుత్వం రక్షణ కల్పించాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ కమిటీ సభ్యులు కొయ్యల భాస్కర్, బెతి రాజాకర్, భూక్య సుమన్ నాయక్, వెల్ది రఘు,పాల్గొన్నారు.

# గవిచర్ల గౌడ సంఘం ఎన్నికలు ఏకగ్రీవం

**-అధ్యక్షప్రదానకార్యదర్శీలుగా గుళ్ళపల్లి శ్రీనివాస్ గౌడ్ మందపురి అశోక్ గౌడ్**



**సంగెం,సెప్టెంబర్25(ప్రజాజ్యోతి):** మండలంలోని గవిచర్ల గౌడ సంఘం ఎన్నికలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు గౌడ సంఘం నాయకులు తెలిపారు.గౌడ సంఘం అధ్యక్షుడిగా గుళ్ళపల్లి శ్రీనివాస్ గౌడ్,ఉపాధ్యక్షులుగా దోనికెలా అశోక్ గౌడ్,ప్రధాన కార్యదర్శిగా మందపురి అశోక్ గౌడ్,కోశాధికారిగా కునూరి రమేష్ గౌడ్,డైరెక్టర్లుగా దోనికెలా శ్రీధర్ గౌడ్,కొయ్యడి సదయ్య గౌడ్,.గుండబోయిన భాస్కర్ గౌడ్,బొమ్మగాని శ్రీకాంత్ గౌడ్,తాళ్లపల్లి హరీష్ గౌడ్,గోపగాని శ్రీధర్ గౌడ్,గుళ్ళపల్లి రాజు గౌడ్,పోశాల కుమారస్వామి గౌడ్,లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## ఎంపీఎస్ఓ గా విధులు నిర్వహిస్తూ పెరిక సంఘం స్థలాన్ని ఆక్రమించుకోవడానికి ప్రయత్నిస్తున్న

**- మేడిశెట్టి శ్రావణ్ కుమార్ ను తక్షణమే బదిలీ చేయాలి**

**- పురగిరి క్షత్రియ (పెరిక) సంఘ సభ్యుల డిమాండ్**

**పర్వతగిరి, సెప్టెంబర్ 25 (ప్రజాజ్యోతి):** పర్వతగిరి మండల పరిధిలోని నారాయణపురం గ్రామానికి చెందిన మేడిశెట్టి శ్రావణ్ కుమార్ మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో మండల ప్లానింగ్ స్ట్రాటిక్ ఆఫీసర్ (ఎంపీ ఎస్ఓ)గా విధులు నిర్వహిస్తూ తన అధికారాన్ని ఉపయోగిస్తూ, తన గ్రామా ఎస్టీ వర్గానికి చెందిన పలువురిని మండల కేంద్రంలోని పురగిరి క్షత్రియ (పెరిక) కుల సంఘానికి చెందిన స్థలాన్ని ఆక్రమించుకోవడానికి గురువారం దాదాపు 100 మందికి పైగా తన అనుచరులను కొడవళ్లతో పంపించి భయభ్రాంతులకు గురి చేశారని, దాడి చేయడానికి వచ్చిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకొని, అధికార దుర్యోగానికి పాల్పడిన స్థానికుడైన మేడిశెట్టి శ్రావణ్ కుమార్ ను తక్షణమే పర్వతగిరి మండలం నుండి బదిలీ చేయాలని, రోలకల్ చెరువు ముందు తండ గ్రామవాసి లూనావత్ మంజ నాయక్ జెసిపి ని సీజ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో పురగిరి క్షత్రియ (పెరిక) సంఘం అధ్యక్షులు





నరెడ్ల సమ్మయ్య, ఉపాధ్యక్షులు సాంబయ్య, చంద్రయ్య, రాజు,మధు, సూరయ్య, చేరాలు, వెంకటేశ్వర్లు, తదితర సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ జయంతి వేడుకలు

**-సంగమేశ్వరస్వామి ఆలయంలో 5 మొక్కలు నాటిన మండల అధ్యక్షుడు చంద్రమౌళి(సి.ఎం)**



**సంగెం,సెప్టెంబర్25(ప్రజాజ్యోతి):** పండిట్ దీన్ దయాల్ జయంతి సందర్భంగా బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు దామెరుప్పుల చంద్రమౌళి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఉన్న శ్రీ గంగా భావాని సమేత సంగమేశ్వర ఆలయంలో 5 మొక్కలు కార్యకర్తలతొ కలిసి నాటడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గుండేటి పవన్ సాయి మండల కార్యదర్శి దాసరి కుమారస్వామి యాదవ్ నాలం చంద్రశేఖర్ గౌడ్ గొర్ల కాపర్ల మాజీ కన్వీనర్ జక్క చేరాలు మండల నాయకులు భూక్య మల్లేష్ మండల నాయకులు కీసరి పైడి మండల నాయకులు సూరయ్య భూత అధ్యక్షులు దాసరి నరేష్ మండల నాయకులు సతీష్ రమేష్ పాశం నాగరాజు ఇస్లావత్ సురేష్ భూక్య రాజు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మా నాన్న ఫౌండేషన్ సేవలు గ్రామానికి ఆదర్శం

**-ఆపదలో అండగా నిలుస్తున్న బైకాని బాలరాజ్**



**తరిగొప్పుల సెప్టెంబర్ 25 (ప్రజాజ్యోతి):** జనగాం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశాల మేరకు అంకుశాపురం గ్రామ పంచాయతీ పరిధిలోని తాటికొండ అంబదాసు, అదే గ్రామానికి చెందిన పోగుల వెంకటమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలిసిన మండల యువ నాయకుడు బైకాని బాలరాజు యాదవ్ వారి కుటుంబాలను పరామర్శించి వారి ఆత్మశాంతి కోసం ప్రార్థించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబంలో పెద్ద దిక్కుని కోల్పోవడం చాలా బాధాకరం. అని అన్నారు పార్టీ తరపున ఎల్లప్పుడూ ఈ కుటుంబాలకు అండగా ఉంటాం అని తెలిపారు.అమ్మానాన్న ఫౌండేషన్ ద్వారా ఇరువురి కుటుంబాలకు 75 కేజీల బియ్యాన్ని అందజేశారు.ప్రత్యేకంగా చెప్పుకోవాల్సిన విషయం ఏమిటంటే బైకాని బాలరాజు తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం అమ్మానాన్న ఫౌండేషన్‌ను స్థాపించి, ఆపదలో ఉన్న ప్రతి కుటుంబానికి అండగా నిలుస్తూ, గ్రామంలో పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు.ఈ ఫౌండేషన్ ద్వారా ఇప్పటి వరకు గ్రామం లో ఎవరు చనిఫోయినా ప్రతి కుటుంబానికి నిత్యవసర సరుకులు అందిస్తూన్నారు అయన సేవలు గ్రామానికే కాకుండా మండల కేంద్రం లో కుడా సేవా కార్యక్రమాలు చేపడుతున్నాడు కొన్ని సందర్భాలలో సామాజిక సేవా కార్యక్రమాలుగ్రామంలో ఆపదలో అండగా నిలిచే నమ్మదగిన ఆధారంగా అమ్మానాన్న ఫౌండేషన్ పేరుపొందింది. యువతకు స్ఫూర్తినిచ్చే ఈ సేవా కార్యక్రమాలను గ్రామ ప్రజలు ప్రశంసిస్తున్నారు. ఈ కార్యక్రమం లో ఉపసర్పంచ్ చంద్రమౌళి బట్టు మహేందర్ రెడ్డి చిన్నముత్తి యాదయ్య మాదాసు బిక్షపతి శ్రీనివాస్ గౌడ్ యూత్ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ సతీష్ కు ఆర్థిక సాయం

**చిట్యాల( ప్రజా జ్యోతి) సెప్టెంబర్25:** చిట్యాల ప్రెస్ కమిటీ అధ్యక్షులు



కాత్రేవుల ఐలయ్య ఆధ్వర్యంలో జర్నలిస్ట్ మోకిడి సతీష్ కు ఆర్థిక సాయం అందించారు. ఇటీవల సతీష్ కాలికి గాయమై చికిత్స పొందగా చిట్యాల ప్రెస్ కమిటీ సభ్యులు అమౌంట్ ఆర్థిక సాయం గా అందించి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కొత్తపెల్లి రామచంద్రమూర్తి చింతల రమేష్ పుల్ల రవితేజ శృంగారపు రంగాచారి వెల్దండి సత్యనారాయణ బోళ్ల రాజేందర్ చింతల రాజశేఖర్ కట్కూరి రమేష్ బుర్ర రమేష్ కట్కూరి శ్రీనివాస్ మడిపడిగే సంపత్ గుర్రపు రాజమౌళి సరిగముల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బిజెపి జిల్లా కార్యదర్శి కుతూరు రాజు జన్మదిన వేడుకలు

**-కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ కాళిప్రసాద్ రావు**



**సంగెం,సెప్టెంబర్25(ప్రజాజ్యోతి):** బిజెపి రాష్ట్ర నాయకులు పరకాల నియోజకవర్గం కాంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు ఆధ్వర్యంలో గురువారం రోజున జిల్లా కార్యదర్శి కుతూరు రాజు జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ గీసుగొండ మండల అధ్యక్షులు కొంగర రవి సంగెం మండల అధ్యక్షులు దామెరుపుల చంద్రమౌళి పిట్టల రమేష్ పైండ్ల శ్యామ్ చల్ల రాజు దాసరి కుమారస్వామి నరేష్ జక్క చేరాలు కందికొండ ప్రదీప్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పరిశుభ్రతకై వారంలో ఒకరోజు శ్రమదానం చేయాలి

**జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ పింకేష్ కుమార్**

**జనగామ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 25 (ప్రజాజ్యోతి) :** పరిశుభ్రత కొరకు వారంలో ఒకరోజు శ్రమదానం చేపట్టి స్వచ్ఛ తాహి సేవకు బాసటగా నిలవాలని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ పింకేష్ కుమార్ ప్రజలకు పిలుపునిచ్చారు. గురువారం 17వ స్వచ్ఛభారత్ మిషన్ గ్రామీణ కార్యక్రమ అమలులో భాగంగా ఈనెల 17వ తేదీ నుండి 2వ తేదీ అక్టోబర్ మహాత్మా గాంధీ జయంతి వరకు జరుగుతున్న స్వచ్ఛతాహి సేవ కార్యక్రమాలలో భారత దేశ ప్రధాన మంత్రి దామోదర దాస్ నరేంద్రమోది పిలుపుమేరకు జనగామ మండలం శామీర్ పేట గ్రామంలో నిర్వహించిన ఏక్ దిన్ ఏక్ గంట ఏక్ సాత్ అనే కార్యక్రమం పురస్కరించుకొని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ పింకేష్ కుమార్ విచ్చేసి శ్రమదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలచే కలిసి కలెక్టర్ ఒక గంట పాటు శ్రమదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం మార్కెట్ కమిటీ చైర్మన్ శివరాజ్ యాదవ్ గ్రామంలో దేవీ నవరాత్రులని జరుపుతున్న సందర్భంలో ఏర్పాటు చేసిన స్వచ్ఛ పండాల్ / స్వచ్ఛ మండపంలో కలెక్టర్ చేత ప్రత్యేక పూజలు జరిపించి తదనంతరం గ్రామ ప్రజలందరి చేత స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కనీసం వారంలో మీకోసం మీరు మీ ఇంటిలో మీ వాడలో ఒక గంట పాటు శ్రమదానం చేస్తే అది మీ ఇంటి ఆరోగ్యానికి సోపానం అవుతుందన్నారు. ప్రతి ఒక్కరు పరిశుభ్రత కొరకు శ్రమదానం




చేపట్టి స్వచ్ఛత పాటించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. గ్రామ పారిశుధ్య కార్మికులకి కలెక్టర్ శాలువాలచే సన్మానం చేసి ప్రత్యేకంగా అభినందిస్తూ స్వచ్ఛతాహి సేవ టీ షర్ట్స్, క్యాప్స్ అందించారు. అంతకుముందు జిల్లా పంచాయతీ అధికారి స్వరూప , జిల్లా స్వచ్ఛ భారత్ మిషన్ కోఆర్డినేటర్ కరుణాకర్ , జిల్లా అదనపు పీడి చంద్రశేఖర్ , ఎంపీడీవో సంపత్ , పంచాయతీ కార్యదర్శి స్వప్న లు కలెక్టర్ కు స్వచ్ఛ బతుకమ్మ తో స్వాగతం పలుకుతూ స్వచ్ఛ బతుకమ్మ ఆట ఆడి స్వచ్ఛత నినాదాలు చేసారు. ర్యాలీగా వెళ్లి శ్రమదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం శంకరయ్య , గ్రామ ప్రజలు, స్వయం సహాయక సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 27న అమీనాబాద్ సహకార సంఘంలో 70వ మహాసభ.

**రైతులందరూ వచ్చి విజయవంతం చేయాలని కోరిన సీఈవో పులి రమేష్ గౌడ్.**




**చెన్నారావుపేట సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి):** చెన్నారావుపేట మండలం అమీనాబాద్ ప్రాథమిక సహకార సంఘం లిమిటెడ్ అమీనాబాద్ సంఘ సభ్యులకు తెలియజే యునది ఏమనగా 27-09-2025 శనివారం రోజున ఉదయం 10.30 గంటలకు 70వ మహాజన సభ సమావేశం నిర్వహించబడును కావున అందరూ సభ్యులు హాజరై సభను విజయవంతం చేయగలరని సంఘం సీఈవో పులి రమేష్ గౌడ్ చైర్మన్ మురారి రవిలు కోరారు.

# సెప్టెంబర్ 30న సద్దుల బతుకమ్మ, అక్టోబర్ 2న విజయదశమి

**- తేదీలను ప్రకటించిన దసరా ఉత్సవ కమిటీ**

**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 25(ప్రజాజ్యోతి):** రాష్ట్రంలోనే అత్యంత వైభవోపేతంగా ప్రతి సంవత్సరం దసరా వేడుకలను నగరంలోని రంగలీల మైదానం(ఉర్సు గుట్ట) కరీమాబాద్ లో నిర్వహిస్తుంటారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని గురువారం దసరా ఉత్సవ కమిటీ సభ్యులు కరీమాబాద్ లోని ఓ కళ్యాణ మండపంలో సమావేశమై ఉత్సవ తేదీలను ప్రకటించారు. సెప్టెంబర్ 30 మంగళవారం రోజున సద్దుల బతుకమ్మ, అక్టోబరు 02


DASSERA UTSAV COMMITTEE

గురువారం దసరా ఉత్సవాలను ఉర్సు గుట్ట వద్ద పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ప్రజలంతా ఈ తేదీలలో ఉత్సవాలలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు నాగపురి సంజయ్ బాబు, ప్రధాన కార్యదర్శి మేడిద మధుసూదన్, కోశాధికారి మండ వెంకన్న గౌడ్, సహ కోశాధికారి వెలిద శివమూర్తి, ట్రస్టీ చైర్మన్ వంగరి కోటేశ్వర్ మరియు ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ ఆధ్వర్యంలో ఇంజనీర్స్ డే నిర్వహణ

**పాలకుర్తి సెప్టెంబర్ 25/ ప్రజా జ్యోతి /** మండల కేంద్రంలోని శ్రీ సోమేశ్వర ఫంక్షన్ హాల్‌లో లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం భారత రత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి ని పురస్కరించుకొని ఇంజనీర్స్ డే ను ఘనంగా నిర్వహించారు. అనంతరం లయన్స్ క్లబ్ ఆఫ్ పాలకుర్తి అధ్యక్షులు చారగొండ్ల ప్రసాద్ మాట్లాడుతూ ఇంజనీర్లు దేశ అభివృద్ధికి వెన్నెముకవంటివని నేటి ఆధునిక సాంకేతికత, పర్యావరణ పరిరక్షణ, అభివృద్ధి వంటి రంగాల్లో ఇంజనీర్ల పాత్ర ముఖ్యమని, డెవలప్మెంట్ సాధనలో ఇంజనీర్ల సేవలు అత్యంత కీలకం అన్నారు.విశ్వేశ్వరయ్య స్ఫూర్తిని అనుసరించి యువతలో ఇంజనీరింగ్ రంగంపై ఆసక్తి పెంపొం దించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని కమలాకర్ ఏ ఈ , రామకృష్ణ ఎలక్ట్రికల్ సబ్ ఇంజనీర్, రణధీర్ కరెంట్ ఏ ఈ , పోగు వెంకటేష్ ఇరిగేషన్ ఏ ఈ సన్మానం చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు చారగొండ్ల ప్రసాద్, కోశాధికారి




పబ్బా సంతోష్, ఎర్రబెల్లి రాఘవరావు, డాక్టర్ బుచ్చిరెడ్డి, నంగునూరి రవీందర్, బజ్జూరి వేణుగోపాల్, నాగమల్ల సోమేశ్వర్, ఇమ్మడి దామోదర్, పోగు శ్రీనివాస్, పన్నీరు సారంగపాణి, చిదురాల మహేందర్, రాపాక రమేష్, గజ్జి సంతోష్, మాచర్ల పుల్లయ్య, అల్లాడి వెంకన్న, మామిండ్ల శోభన్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# సారీ ఫంక్షన్‌లో పాల్గొన్న మాజీ జెడ్పి ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న.



**నల్లబెల్లి/సెప్టెంబర్ 25 (ప్రజాజ్యోతి):** నల్లబెల్లి మండలం నారక్క పేట గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు బూర్గుల స్రవంతి కిషన్ దంపతుల కుమార్తె కీర్తన సారీ ఫంక్షన్ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న , బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు డా. బానోతు సారంగపాణి ప్రత్యేక హాజరు అయ్యి చిన్నారిని ఆశీర్వదించారు.కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మోర్తాల రామారావు, కుడుతల రాజు, అత్తె చందర్, తిప్పారపు దయాకర్, లడే గోపాల్, పేరబోయిన రాజ్ కుమార్ తదితర గ్రామ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# లంబాడీల సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక తీజ్ పండుగ

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, సెప్టెంబర్ 25.** భూపాలపల్లి మున్సిపల్ పరిధిలోని కుందూరుపల్లి, తండాలో గురువారం రోజు నిర్వహించిన తీజ్ ఉత్సవాలకు ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై మాట్లాడుతూ, సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక తీజ్ పండుగ అని అన్నారు. అలాగే లంబాడీల ఆరాధ్య దైవమైన సేవాలాల్ మరియు




పోచమ్మ గుడి నిర్మాణానికి సహకరిస్తానని తెలిపారు. కార్యక్రమంలో లావుడియా రఘు, రాజు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు ముంజాలరవీందర్, క్యాతరాజు సాంబమూర్తి, చల్లూరి మధు మరియు జి.ఎం.ఆర్ అభివృద్ధి కమిటీ నాయకులు పాల్గొన్నారు.

# చెన్నారావుపేట మండల ప్రెస్ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక

**అధ్యక్షులుగా మొహమ్మద్ సుభాన్**

**ఉపాధ్యక్షుడిగా మల్లాడి వీరారెడ్డి**

**చెన్నారావుపేట సెప్టెంబర్ 25 ( ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలో పిఎసిఎస్ సొసైటీ ఆవరణలో మండల వివిధ పత్రిక విలేకరులు చర్చించుకుని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా మొహమ్మద్ సుభాన్, గౌరవ



అధ్యక్షులుగా కూస సుదర్శన్, గూగులోతు అమ్రు నాయక్ ఉపాధ్యక్షులుగా మల్లాడి వీరారెడ్డి, మధ్య బోయిన రమేష్ యాదవ్, కోశాధికారిగా తొగరు బుచ్చిరెడ్డి , ప్రధాన కార్యదర్శి చెలుకలపెల్లి రాజు, కార్యదర్శులుగా పోగుల అశోక్, జాటోత్ అనిల్ నాయక్ నియమితులైనారు. ఈ సందర్భంగా మండల ప్రెస్ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ సుభాన్ మాట్లాడుతూ... ఉమ్మడి రాష్ట్ర పాలనలో టిడిపి ప్రభుత్వంలో ప్రాత్రికేయులను గుర్తించి ఇళ్ల స్థలాలను కేటాయించడం జరిగింది. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడినప్పటికీ పాత్రికేయులను గుర్తించకపోవడం బాధాకరమని తెలిపారు. ఇప్పటికైనా అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చీఫ్ మినిస్టర్ ఎనుముల రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో స్థానిక నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి పాత్రికేయులను గుర్తించి చిన్న పేపర్, పెద్ద పేపర్ అనే భేదాభిప్రాయాలు చూపకుండా తక్షణమే పాత్రికేయులకు ఇళ్ల స్థలాలను కేటాయించాలి అని అన్నారు. అలాగే ప్రతి పాత్రికేయుడి ఫ్యామిలీ కి హెల్త్ కార్డులను మంజూరు చేయాలి,నిజాలను నిర్భయంగా వెలికితీస్తూ కథనం రాస్తున్న విలేకరులపై జరుగుతున్న దాడుల పట్ల ప్రభుత్వం రక్షణ కల్పించాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ కమిటీ సభ్యులు కొయ్యల భాస్కర్, బెతి రాజాకర్, భూక్య సుమన్ నాయక్, వెల్ది రఘు, తదితరులు పాల్గొన్నారు.

# ఎంబిబిఎస్ సీటు సాధించిన గిరిజన విద్యార్థిని నవ్య జ్ఞాపిక

**- సన్మానించిన ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు**



**వాజేడు, సెప్టెంబర్ 25, (ప్రజాజ్యోతి):** మారుమూల ఏజెన్సీ ప్రాంతమైన ములుగు జిల్లా వాజేడు మండలకేంద్రంలోని గిరిజన రైతు కుటుంబానికి చెందిన తల్లడి శేషయ్య, యశోదల కుమార్తె విద్యార్థిని తల్లడి నవ్య జ్ఞాపిక కు ఎంబీబీఎస్ చదివేందుకు ఉచిత(ప్రభుత్వ) సీటు లభించడంతో కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్, మండల కాంగ్రెస్ నాయకులు ఎంబిబిఎస్ సీటు సాధించిన నవ్య జ్ఞాపకతో కలిసి భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావును క్యాంప్ కార్యాలయంలో గురువారం కలవడంతో ఎంబీబీఎస్ సీటు సాధించిన గిరిజన విద్యార్థిని నవ్య జ్ఞాపకకు ఎమ్మెల్యే వెంకట్రావు, మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువా కప్పి సన్మానించారు. ఉచిత సీటు లభించినప్పటికీ ఎంబిబిఎస్ పూర్తి చేయడానికి 16 లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని తెలపడంతో ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు స్పందించి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మంత్రి సీతక్క దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వ నుండి సహాయం పొందే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు. వైద్యరంగంలో ఉన్నత విద్యావకాశాన్ని సొంతం చేసుకున్న నవ్య జ్ఞాపిక భవిష్యత్తులో ప్రజలకు సేవ చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వాజేడు మండలం మాజీ జెడ్పిటిసి తల్లడి పుష్పలత, కాంగ్రెస్ పార్టీ నాయకుడు, చెన్నం ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రుద్రేశ్వరి దేవికి లక్ష కుంకుమార్చన మహాలక్ష్మి అలంకారంలో భక్తుల రద్దీ

**ఆలయ ప్రధాన అర్చకులు గంగు ఉపేందర్ శర్మ**



**హన్మకొండ, సెప్టెంబర్ 24 (ప్రజాజ్యోతి):** చారిత్రాత్మక రుద్రేశ్వర స్వామి వేయి స్తంభాల దేవాలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తి శ్రద్ధల నడుమ అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. నవరాత్రుల నాలుగవ రోజు ప్రత్యేకతగా, ఆద్యశక్తి రూపిణి రుద్రేశ్వరి దేవిని మహాలక్ష్మి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ప్రాంగణ మంతా "జై అవారు" నినాదాలతో మార్మోగి భక్తజనులతో కిక్కిరిసిపోయింది. ఈ సందర్భంగా ఆలయంలో అత్యంత పవిత్రమైన లక్ష కుంకుమార్చన పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అర్చకులు శుద్ధ వేద మంత్రోచ్ఛారణలతో సంప్రదాయ పద్ధతిలో పూజలు నిర్వహించగా, భక్తులు ఆత్మీయంగా పాల్గొన్నారు. ప్రత్యేకంగా నాయిని నీలిమ 12 రకాల పుష్పాలతో లక్ష్మీ సహస్రనామం, దేవి ఖడ్గమాల పుష్పార్చన సమర్పించడం విశేషంగా నిలిచింది. ఆ తరువాత వేదపండితులు గంగు మణికంఠ శర్మ, విజయకుమారాచార్యులు, ప్రణవ్ పుణ్య మంత్రాలతో దేవిని ఆరాధించి, భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ ప్రధాన అర్చకులు గంగు ఉపేందర్ శర్మ మాట్లాడుతూ–"రుద్రేశ్వరి అమ్మవారి కటాక్షంతో భక్తుల ఇంటింటా ఆరోగ్యం, ఐశ్వర్యం, సంతోషం నెలకొంటుంది. లక్ష కుంకుమార్చనలో భాగంగా పాల్గొన్న ప్రతిభక్తుని కోరిక తీరాలని మనసారా కోరుకుంటున్నాం" అని అన్నారు. ఈ ఉత్సవంలో స్థానిక ప్రముఖులు తాటి రెడ్డి రవీందర్ రెడ్డి, కోన శ్రీకర్, స్వరూప మహిళా భక్తమణులు ఇతర భక్తులతో కలిసి పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఉత్సవ వాతావరణం ఆధ్యాత్మికంగా భక్తులను మంత్ర ముగ్ధులను చేస్తూ, రాత్రివేళల్లో దీపారాధనతో ఆలయ ప్రాంగణం మరింత అలరారింది.

# 4.29 కోట్లతో ఎల్కతుర్తి జంక్షన్ అభివృద్ధి

**అభివృద్ధి పనులు ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్**



**హనుమకొండ /ఎల్కతుర్తి :సెప్టెంబర్ 25, (ప్రజా జ్యోతి):** ఎల్కతుర్తి జంక్షన్ అభివృద్ధిని రూ. 4.29 కోట్ల వ్యయంతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దినట్లు రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గురువారం సాయంత్రం హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ (కుడా ) రూ. 4.29 కోట్ల నిధులతో నిర్మించిన ఎల్కతుర్తి జంక్షన్ అభివృద్ధి పనులను మంత్రి పొన్నం ప్రభాకర్, కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, హనుమకొండ, సిద్దిపేట జిల్లాల కలెక్టర్లు స్నేహ శబరీష్, హైమావతి, సిద్దిపేట అదనపు కలెక్టర్ గరీమ అగర్వాల్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్, కుడా వైస్ ఛైర్మన్ చాహత్ బాజ్ పాయ్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కొబ్బరికాయ కొట్టి శిలాఫలకాన్ని మంత్రి ఆవిష్కరించారు. అనంతరం స్విచ్ ఆన్ చేసి సెంట్రల్ లైటింగ్ ను మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ కుడా నిధులతో ఎల్కతుర్తి జంక్షన్ అభివృద్ధి పనులు పూర్తిచేసి ప్రారంభించుకోవడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. ఎల్కతుర్తి అభివృద్ధికి ఇచ్చిన హామీ మేరకు ఆస్పత్రి ఉన్నతీకరణ, విద్యుత్ ఉపకేంద్రం, రోడ్లు, ఇతరత్రా అభివృద్ధి పనులు మంజూరు అయి ఉన్నాయని అన్నారు. బాసర ఐఐఐటీ క్యాంపస్ ఏర్పాటుకు స్థల సేకరణతో పాటు ఇతరత్రా కారణాలవల్ల ఆలస్యమైందని, కానీ వచ్చే ఏడాది తప్పకుండా తీసుకువస్తామన్నారు. వంగరలో కూడా నవోదయ విద్యాలయం ఏర్పాటుకు స్థల సేకరణ జరుగుతుందని, వీలైనంత తొందరలో తీసుకువచ్చేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలో శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలను తీసుకురావడం జరిగిందని, ఐదు కోర్సులతో తరగతులు జరుగుతున్నాయన్నారు. కోహెడలో ఇంటిగ్రేటెడ్ హాస్టల్ జరుగుతుందని, విద్య, వైద్యానికి పెద్దపీట వేస్తున్నట్లు పేర్కొన్నారు. హుస్నాబాద్ ఆసుపత్రిని 150 నుండి 250 పడకల ఆసుపత్రిగా అప్గ్రేడ్ చేసి పీజీ కోర్సులకు అందించే విధంగా వైద్యారోగ్య శాఖ మంత్రిని కోరినట్లు తెలిపారు. త్వరలో వీటిని ప్రారంభించుకోబోతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ ఆర్డిఓ రాథోడ్ రమేష్, కుడా సిపివో అజిత్ రెడ్డి, ఈఈ భీమ్ రావు, విద్యుత్ శాఖ అధికారులు, మండల అధికారులు, స్థానికులు పాల్గొన్నారు.



# ఉపాధి హామీ కూలీలు తప్పనిసరిగా ఈ కేవైసీ చేసుకోవాలి



**జనగామ (కొడకండ్ల) సెప్టెంబర్ 25 (ప్రజాజ్యోతి) :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ప్రతి ఒక్క కూలి ఈకేవైసి చేసుకోవాలని ఏపిఓ నరిగె కుమారస్వామి గౌడ్ కోరారు. మండలంలో యాక్టివ్ గా పనికొచ్చే మొత్తం కూలీల సంఖ్య 9764 మంది ఉన్నారని ఇప్పటివరకు 2730 మందికి ఈకెవైసి చేయడం జరిగిందని, అన్ని గ్రామాలలో గ్రామ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్లు ఈకేవైసీ చేయడం జరుగుతుందని, ప్రతి ఉపాధి హామీ కూలీలు త్వరగా ఈకెవైసి చేయించుకోవాలని కోరారు. గురువారం కడగుట్ట తండాలో ఈకెవైసి చేస్తున్న విధానాన్ని ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చెరిపెల్లి జ్యోతి, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సులో ప్రయాణించండి బహుమతులు పొందండి



**నర్సంపేట/ప్రజాజ్యోతి:**తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నర్సంపేట పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలకు బతకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రయాణికుల కోసం ప్రత్యేక లక్కీడ్రా స్కీం నిర్వహిస్తోందని నర్సంపేట డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ గురువారం ఒక ప్రకటనలో పేర్కొ న్నారు. ఈనెల 27 నుంచి అక్టోబర్ 6 వరకు ఆర్టీసీ సెమీడీలక్స్, డీలక్స్, మెట్రో డీలక్స్, సూపర్ లగ్జరీ, లహరి, అన్ని ఏసీ బస్సుల్లో ప్రయాణించే ప్రయాణి కులు తమ టికెట్ పైన పేరు, ఫోన్ నెంబర్, చిరునామా రాసి నర్సంపేట బస్టాండ్ లో ఏర్పాటు చేసిన బాక్స్ లో వేయాలన్నారు. అక్టోబర్ 8వ తేదిన ప్రాంతీయ కార్యాలయంలో జిల్లా స్థాయి అధికారుల సమక్షంలో లక్కీ డ్రా నిర్వహించబడుతుందన్నారు. ముగ్గురు విజేతలను ఎంపిక చేసి నగదు బహుమతులు అందజేస్తారు. మొదటి బహుమతి రూ.25వేలు, రెండో బహుమతి రూ. 15వేలు, మూడో బహుమతి రూ.10 వేలు నగదు రూపంలో అందిస్తామన్నారు. ఈ అవకాశాన్ని ఆర్టీసీ ప్రయాణి కులు సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మి సూచించారు.

# లంబాడీల సంస్కృతికి ప్రతీక బోగ్ బండారో

**- తరాలు మారుతున్నా కట్టుబాట్లు మారలే**

**- మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**



**మహాముత్తారం,సెప్టెంబర్ 25. ప్రజా జ్యోతి:** పాశ్చాత్య నాగరికతకు అలవా టు పడుతున్నా ఇంకా లంబాడీలు తమ సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకుంటు న్నారని,బోగ్ బండారో లంబాడీల సంస్కృతికి ప్రతీకగా నిలుస్తుందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. మండలంలోని బోర్లగూడెంలో గురువారం లంబాడీలు అత్యంత వైభవంగా నిర్వహించిన బోగ్ బండారో వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా ఆయనకు లంబాడీ తండా పెద్దలు ఘనస్వాగతం పలికారు. అనంతరం పుట్ట మధుకర్ మాట్లాడుతూ లంబా డీలు కట్టుబాట్లు ఎంతో గొప్పవని నేటికి వాటిని పాటిస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా లంబాడీల ఆరాధ్యదైవమైన శ్రీ బాలాజీ శ్రీశ్రీ హేమా సాత్ మహారాజ్ జగదాంబ దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం తొమ్మిది కట్టెల పొయ్యలపై వండిన రకరకాల వంటలను నైవేద్యంగా సమర్పించారు. ఆయన వెంట మండల నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# సద్దుల బతుకమ్మ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే రేవూరి



**పరకాల, సెప్టెంబర్ 25,(ప్రజాజ్యోతి):** గురువారం పరకాల పట్టణ కేంద్రంలోని దామెర చెరువు వద్ద జరుగనున్న సద్దుల బతుకమ్మ వేడుకల ఏర్పాట్లను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పరిశీలించారు. ఈ సంద ర్భంగా సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి అవస రమైన అన్ని సౌకర్యాలను సమయానికి అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనే ఉత్సవంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.

# ముగిసిన రాష్ట్రస్థాయి పందిళ్ళ శేఖర్ బాబు స్మారక నాటకోత్సవాలు



తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ , ఎఫ్టిసి, సౌజన్యంతో పందిళ్ళ శేఖర్ బాబు స్మారక నాటకోత్సవం 2025 ఉభయ రాష్ట్రలస్థాయి ఆహ్వాన నాటక పోటీలు 25 సెప్టెంబర్ 2025 కాళోజీ కళాక్షేత్రం వేదికగా మూడవరోజు ముఖ్యఅతిథి శాసనమండలి ప్రతిపక్ష నేత,మాజీ స్పీకర్ మధుసూదనాచారి , విశిష్ట అతిథి శ్రీరామోజు సుందర మూర్తి ,ఆత్మీయ అతిథులు నల్లమల రవి(అడిషనల్ డీసీపీ), శ్రీరామోజు సుందర మూర్తి, (చైర్మన్ వీనస్ ఐటిఐ) శ్రీ గట్టు మహేష్ బాబు(అధ్యక్షుడు ఆర్యవైశ్య సత్రం)పందిళ్ళ రమేష్ బాబు , ఆకుల శ్రీకాంత్ (శ్రీ చైతన్య కంప్యూటర్స్ ఇన్స్టిట్యూట్) సభాధ్యక్షులు,ఆకుల సదానందం , వనం లక్ష్మీ కాంతారావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ముఖ్యఅతిథి సిరికొండ మధుసూదనాచారి మాట్లాడుతూ పందిళ్ళ శేఖర్ బాబు స్మరించుకుంటూ ప్రతి ఏటా ఇలా నాటకోత్సవాలు చేయడం ఎంతో హర్షణీయమని, పూర్వ మీ నాటకాలను చూసే రామాయణ మహాభారత ఇతువృత్తాలను తెలుసుకునే వాళ్ళమని ఇలాంటి నాటకాలు సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుతున్నాయని ఈ కార్యక్రమం కోసం వ్యయప్రాయాసాలకు వచ్చి కష్టపడుతున్నటువంటి కార్యవర్గానికి అభినందనలు తెలిపారు . శ్రీ రామోజు సుందరమూర్తి మాట్లాడుతూ సమాజంలో చెడును ఎత్తిచూపుతూ సమాజాన్ని మంచి మార్గమునకు పయనింపచేసే కల నాటకం దాన్ని ప్రోత్సహించడం మన కర్తవ్యం కళాకారులను ప్రోత్సహిస్తూ దాతలు వధాన్యులు తగిన సహాయ సహకారాలు తమ వంతుగా చేయాలని నాటక రంగాన్ని భావితరాలకు అందించాలని తెలిపారు.నల్లమల రవి మాట్లాడుతూ సమాజంలో చైతన్యం కలిగించడం అనేది నాటకాలు, పాటల వల్లనే సాధ్యమవుతుందని అన్నారు. తదనంతరం సన్మాన గ్రహీత బి.యం.రెడ్డి ( నటులు దర్శకులు) పందిళ్ళశేఖర్ బాబు స్మారక పురస్కారంతో పురస్కార దాతలు పందిళ్ళ శేఖర్ బాబు సోదరులు సన్మానించిన తర్వాత చివరి రోజు నాటిక విజయవాడ సాంస్కృతిక సమితి మమ్మల్ని బ్రతకనివ్వండి నాటిక సుఖమంచి కోటేశ్వరరావు రచన,దర్శకత్వంలో ప్రదర్శించారు .ఈ నాటకానికి రామోజు సుందర మూర్తి పారితోషకం అందజేశారు. రెండవ నాటకం టీజీవి కళాక్షేత్రం కర్నూలు జగదేక సుందరి సామ పద్య నాటకం విద్వాన్ పత్తి ఓబులయ్య రచన,దర్శకత్వంలో ప్రదర్శించారు..ఈ నాటికకు పారితోషికం బి .మహేందర్ రెడ్డి, గట్టు మహేష్ బాబు అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు దేవరాజు రవీందర్రావు, మాడిశెట్టి రమేష్, వనపర్తి రాజేంద్రప్రసాద్, అశోక్ బాబు,సీతా వెంకట్, జూలూరు నాగరాజు గౌడ్, సంజీవరావు , ఓడపల్లి చక్రపాణి, అటికం రవీందర్ ,నెరెళ్ల శోభారాణి, మారేడోజు సదానంద చారి, వనం లక్ష్మీకాంతరావు, పందిళ్ళ అశోక్ బాబు, కవులు ,కళాకారులు, కళాభిమానులు, నగర ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని రస వత్తనంగా సాగిన నాటకాలను ఆద్యంతం వీక్షించి ఆనందించారు.

# ఎన్ఎస్ఎస్ అంటే సేవా దృక్పథం





**దామెర, సెప్టెంబర్ 25 (ప్రజాజ్యోతి):** ఎన్ఎస్ఎస్ అంటే సేవ దృక్పథం అనిజాతీయ సేవ పథకం ఎన్ఎస్ఎస్ ప్రభుత్వ వృత్తివిద్య జూనియర్ కళాశాల, హనుమకొండ యూనిట్ వన్, టూ ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఏడు రోజుల ప్రత్యేక శిబిరం ఆరవ రోజు కొనసాగింది. ఆరవ రోజు శిబిరంలో భాగంగా ఉదయం శారీరక వ్యాయామం అనంతరం స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా సింగరాజుపల్లి గ్రామపంచాయతీ కార్యాలయ పరిసరాల్లో, హనుమాన్ దేవాలయ పరిసరాల్లో, అంగన్వాడి కేంద్రం మరియు దామెర గ్రామ శివాలయ పరిసరాల్లో ఉన్న పిచ్చి మొక్కలను, ముళ్లపొదలను తొలగించి గుంతలను పూడ్చడం జరిగింది. ఈ సందర్భంగా సింగరాజుపల్లి గ్రామ పంచాయతీరాజ్ సెక్రెటరీ దామెర రజిత, గ్రామ పెద్దలుపెద్దలు కచ్చకాయల రవీందర్ అరుణ దంపతులు శిబిరాన్ని సందర్శించి వర్షాన్ని సైతం లెక్కచేయకుండా శ్రమదానం చేసిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల సేవలు అభినందనీయమని కొనియాడారు. మధ్యాహ్న వ్యక్తిత్వ వికాస నైపుణ్య శిక్షణ తరగతులలో భాగంగా విచ్చేసిన కళాశాల ఆంగ్ల అధ్యాపకుడు మట్టెడ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతో పాటు సాఫ్ట్ స్కిల్స్ అభివృద్ధి చేసుకోవాలని, ఇతరులతో ఎలా వ్యవహరించాలో తెలిపే నైపుణ్యాలు మరియు పని వాతావరణం లో వ్యక్తిగత ప్రవర్తనను ప్రభావితం చేసే సామర్థ్యాలు పెంపొందించుకోవాలని తెలుపుతూ ఇలాంటి శిబిరాల ద్వారా కమ్యూనికేషన్ స్కిల్స్, టీం వర్క్, ప్రాబ్లం సాల్వింగ్, క్రిటికల్ థింకింగ్ వంటి సాంకేతికేతర నైపుణ్యాలు వృద్ధి చెందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల గ్రంథపాలకురాలు జి. కమలాదేవి, అధ్యాపకులు కే.రేణుక, ప్రణధర్ చౌహాన్, పోషిని మహేందర్ లు పాల్గొన్నారు. సాయంకాలం వాలంటీర్లు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు.రేపు ఉదయం 11:30 కు శిబిర ముగింపు సమావేశం జెడ్పి పాఠశాల దామెరలో నిర్వహించబడుతుందని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ఆర్.ప్రవీణ్ కుమార్, డాక్టర్ సవాసి శ్రీనివాస్ లు తెలియజేసినారు.

# కుడా చైర్మన్ ఇనగాలకు ఆహ్వానం



**పరకాల, సెప్టెంబర్ 25,(ప్రజా జ్యోతి):** పరకాల పట్టణంలోని కుంకుమేశ్వర స్వామి దేవస్థానంలో కార్తీకమాసం పురస్కరించుకొని నవంబర్ 3వ తేదీన ఏర్పాటు చేసిన కార్తీకమాస మహా రుద్రయాగానికి రావాలని ఆలయ చైర్మన్ రాజేశ్వర్ రావు సమితి సభ్యులతో వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డిని కలిసి ఆహ్వాన పత్రికను అందించి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఇనగాల చారిటబుల్ ట్రస్ట్ తరఫున భక్తులందరికి అన్నదానం కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తానని చెప్పారు.

## జనగామ జిల్లా కలెక్టర్ భద్రకాళి అమ్మవారి దర్శనం



**హన్మకొండ 24 సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** వరంగల్ మహానగరంలో జరుగుతున్న శ్రీ భద్రకాళి దేవి శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా శనివారం జనగామ జిల్లా కలెక్టర్ శ్రీ పర్మార్ పింకేష్ కుమార్, ఐఏఎస్ భద్రకాళి అమ్మవారిని ఆలయానికి విచ్చేసి దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు వేద మంత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి కలెక్టర్ కు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ ఈవో దేవస్థానం నిర్వహణ, శరన్నవరాత్రి ఉత్సవాలఏర్పాట్లనువివరిస్తూవివరించారు.కలెక్టర్ మాట్లాడుతూ"వరంగల్ భద్రకాళి అమ్మవారి ఆలయం చారిత్రక కీర్తి, ఆధ్యాత్మిక శోభ కలిగిన దేవస్థానం. నవరాత్రి ఉత్సవాలు తెలంగాణ సాంప్రదాయం, ఆధ్యాత్మికతకు ప్రతీకలుగా నిలుస్తున్నాయి. భక్తులు పెద్ద ఎత్తున విచ్చేసి అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరుకుంటున్నాను అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చక వర్గం, అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

## శ్రీ మహాలక్ష్మి దేవి అవతారంలో అమ్మవారు





**పరకాల, సెప్టెంబర్ 25,(ప్రజా జ్యోతి):** పరకాల పట్టణంలోని కనకదుర్గమ్మ,మదన పోచమ్మ ఆలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 4 వ రోజు శ్రీ మహాలక్ష్మి దేవి అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు.వేద పండితులు మణిదీప్ శర్మ చేతుల మీదుగా ప్రత్యేక పూజలు,హోమం నిర్వహించడం జరిగింది,అనంతరం ముడతనపల్లి రజిత చేరాలు అన్న ప్రసాదం వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బండి సారంగపాణి, దేవునూరి మేఘనాథ్, నాగెళ్లి రంజిత్, ఇంగిలి వీరేష్ రావు, మూసినిపల్లి శివ ప్రసాద్, పచ్చిక శంతన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## దీన్ దయాల్ ఉపాధ్యాయ 109వ జయంతి వేడుకలు



**పరకాల, సెప్టెంబర్ 25,(ప్రజా జ్యోతి):** గురువారం పరకాల బిజెపి పట్టణ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో దీనదయాళ్ ఉపాధ్యాయ్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ పాల్గొని దీన్ దయాల్ ఉపాధ్యాయ చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పరకాల పిఏసిఎస్ వైస్ చైర్మన్ చందుపట్ల రాజేందర్ రెడ్డి, బిజెపి నాయకులు దగ్గు విజేందర్ రావు, పట్టణ ప్రధాన కార్యదర్శి సంఘ పురుషోత్తం, కుక్కల విజయ్ కుమార్, మిడిదొడ్డి నరేష్, బాసాని సోమరాజు, ఆకుల రాంబాబు,ముత్యాల దేవేందర్,ఆకుల శ్రీధర్, కానుగుల గోపీనాథ్, గాజుల రంజిత్, ఆకుల రాజేందర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే రేవూరి





**పరకాల, సెప్టెంబర్ 25,(ప్రజా జ్యోతి):**పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి గురువారం పరకాల పట్టణంలోని తన క్యాంపు కార్యాలయంలో సీఎం సహాయ నిధి ద్వారా అర్హులైన 70 మంది లబ్ధిదారులకు రూ.20.50 లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, పార్టీకి అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వంలో పెండింగ్‌లో ఉన్న కేసులను కూడా పరిష్కరించినట్టు చెప్పారు. ఉచిత కరెంట్, రూ.500 గ్యాస్ సిలిండర్, రైతు రుణమాఫీ, ఇళ్ల పంపిణీ, రేషన్ కార్డులు వంటి పలు సంక్షేమ పథకాల అమలుపై ఆయన వివరించారు.

## రిటర్నింగ్ అధికారులకు శిక్షణ

**వరంగల్ జిల్లా కలెక్టరేట్ సెప్టెంబర్ 25(ప్రజా జ్యోతి)** :గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల విధులను నిర్వర్తించనున్న రిటర్నింగ్ అధికారులకు, సహాయ రిటర్నింగ్ అధికారులకు రాష్ట్ర స్థాయిలో శిక్షణ పొందిన మాస్టర్ ట్రైనర్లు, జిల్లా శిక్షణ నోడల్ అధికారి ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ సంధ్యారాణి మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలను తూ.చ. తప్పకుండా పాటిస్తూ ఎన్నికల విధులను జాగ్రత్తగా నిర్వహించాలని హితవు పలికారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలను పూర్తి పార దర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా ప్రతి అధికారి పూర్తి నిబద్ధతతో పని చేయాలని అన్నారు. నోటిఫికేషన్ జారీ చేసిన తక్షణమే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రారంభం కావాలని, అభ్యర్థులు ఎన్ని నామినేషన్లు సమర్పించిన వాటిని పూర్తిగా పరిశీలించి, ఆమోదించినవి, తిరస్కరించినవి, తిరస్కరణకు గల కారణాలను స్పష్టంగా ప్రకటించాలని సూచించారు. సమయ పాలన కచ్చితంగా పాటించాలని, ఎన్నికలు పూర్తిగా నిబంధనలకు అనుగుణంగా నిర్వహించి పోలింగ్, కౌంటింగ్ సమయంలో సమస్యలు రాకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ రామిరెడ్డి, డిప్యూటీ సీఈఓ, జిల్లాలోని ఎన్నికల రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## దుర్గామాత ఆలయంలో అమ్మవారికి వైభవంగా చండీహోమం

**పాలకుర్తి సెప్టెంబర్25/ ప్రజా జ్యోతి /** మండల కేంద్రంలోని శాంతినగర్ లో క్రాంతి యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ దుర్గామాత అమ్మవారి మండపంలో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం అర్చకులు గంగు రఘు శర్మ ఆధ్వర్యంలో ' మహాచండీ హోమం' ను వేద మంత్రోచ్ఛరణల మధ్య అత్యంత వైభవంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి మొక్కులు చెల్లించి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులు బండి యాకన్న, బండి కిరణ్, బొద్దున సందీప్, పెనుగొండ సోమేశ్వర్, చిట్యాల మధు, చిట్యాల రాకేష్, పెండ్లి శోభన్ బాబు తదితరులు పాల్గొన్నారు.



## చేనేత కార్మికుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే రేవూరి





**పరకాల, సెప్టెంబర్ 25,(ప్రజా జ్యోతి):**
పరకాల పట్టణం పెద్ద రాజిపేట గ్రామనికి చెందిన చేనేత కార్మికుడు ముదిగొండ రఘు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా రఘు ఫోటోకు పూలు వేసి నివాళులర్పించిన పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి తక్షణ సహాయం క్రింది రూ.10,000/- రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. గతంలో గృహలక్ష్మి క్రింద ఇళ్లు మంజూరైతే ఉన్న ఇల్లును కూలకొట్టుకోవడం జరిగింది. వారి దీన అవస్థను చూసి చలించిన ఎమ్మెల్యే ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉప-స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం వరంగల్ కోట



**వరంగల్ జిల్లా సెప్టెంబర్ 25(ప్రజా జ్యోతి) :**
ఎస్.ఆర్. యూనివర్సిటీ ఎన్.ఎస్.ఎస్. యూనిట్ ఆధ్వర్యంలో, పురావస్తు విభాగం (హైదరాబాద్ సర్కిల్) సహకారంతో, 25 సెప్టెంబర్ 2025న వరంగల్ కోట ప్రాంగణంలో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది.50 మంది ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు ఉత్సాహ భరితంగా పాల్గొని, ఈ చారిత్రక స్మారక కట్టడాన్ని శుభ్రపరిచే కార్యక్రమంలో తమ కృషిని సమర్పించారు.ఈ కార్యక్రమానికి పద్మశ్రీ అవార్డు గ్రహీత గడ్డం సమ్మయ్య ముఖ్య అతిథిగా విచ్చేసారు. అలాగే పురావస్తు విభాగానికి **చెందిన ప్రముఖ అధికారులు హాజరై ఈ వేడుకకు మరింత గౌరవాన్ని చేకూర్చారు:**డా. నిహిల్దాస్ ఎన్ %–% సూపరింటెండింగ్ ఆర్కియాలజిస్ట్–డా. హెచ్.ఆర్. దేశాయి %–% డిప్యూటీ సూపరింటెండింగ్ ఆర్కియాలజిస్ట్–డా. రోహిణి పాండే అంబేకర్ %–% అసిస్టెంట్ సూపరింటెండింగ్ ఆర్కియాలజిస్ట్–కె. కృష్ణ చైతన్య %–% అసిస్టెంట్ సూపరింటెండింగ్ ఆర్కియాలజికల్ ఇంజనీర్–పి. కిశోర్ కుమార్ రెడ్డి %–% అసిస్టెంట్ సూపరింటెండింగ్ ఆర్కియాలజికల్ ఇంజనీర్–డా. ఈశారపు సాయి కృష్ణ %–% అసిస్టెంట్ ఆర్కియాలజిస్ట్–ఎం. మల్లేశం %–% కన్జర్వేషన్ అసిస్టెంట్ రాజేశ్వరి జూపల్లి %–% జూనియర్ కన్జర్వేషన్ అసిస్టెంట్.
ఈ సందర్భానికి ఎస్.ఆర్. యూనివర్సిటీ ఎన్.ఎస్.ఎస్. కో..ఆర్డినేటర్ డా. కె. రవీందర్ ప్రత్యేకంగా ఆహ్వానించబడ్డారు. ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్ల కృషిని అభినందిస్తూ, అధికారులు స్వచ్ఛత, సాంస్కృతిక వారసత్వ పరిరక్షణలో విద్యార్థులు తీసుకుంటున్న చొరవను ప్రశంసించారు. అలాగే సమాజ అభివృద్ధి, దేశ నిర్మాణంలో విద్యార్థులు నిరంతరం చురుకుగా పాల్గొనాలని ప్రోత్సహించారు.తదనంతరం వాలంటీర్లు క్లీనర్, గ్రీనర్, హెల్దియర్ సొసైటీ కోసం తమ వంతు కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు.

## జీఎస్టీ పై బిజెపి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు పేదల జీవితాల్లో వెలుగులు

– భాగాల నవీన్ రెడ్డి



**పాలకుర్తి సెప్టెంబరు 25 / ప్రజా జ్యోతి /**
మండలకేంద్రంలోని శ్రీసోమేశ్వర ఫంక్షన్ హాల్ లో జిఎస్టి ప్రచార అభియాన్ నియోజకవర్గస్థాయి అవగాహన సదస్సు ను గురువారం మండల పార్టీ అధ్యక్షులు మారం రవికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి భాగాల నవీన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ జీఎస్టీ లో అనేక మార్పులు తో పన్ను స్లాబ్స్ తగ్గించి పేదలు, మధ్యతరగతి, రైతులు, విద్యార్థులు అందరికీ ఉపయోగకరంగా ఉండే విధంగా సంస్కరణలు తీసుకొచ్చారని,ఈ జీఎస్టీ సంస్కరణల వల్ల పేదల జీవితాల్లో వెలుగులు నింపి అందరికీ దసరా దీపావళి పండగల నేపథ్యంలో కానుకగా మోడీ సంచలనాత్మక నిర్ణయం తీసుకున్నార న్నారు.ఈసమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు పల్లె కుమార్, జిల్లా కార్యదర్శి దుంపల సంపత్,, జిల్లా నాయకులు వడ్లకొండ రవి, శ్రీనివాస్ నాయక్,ముంజాల శ్రీనివాస్, మండలాల అధ్యక్షులు పులిగిల్ల ఉపేందర్,పైండ్ల రాజేష్,గట్టురాంబాబు,భాస్కరా చారి,బస్వ భాస్కర్, నర్సింహాచారి,దేవరాజు, సోమేశ్వర్,ఈర్ల రాజు, లకావత్ రవి, గోనే అమరేందర్, గణేష్,నవీన్, సందీప్, శ్రీనాథ్, బెల్లి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## కాత్యాయని దేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు



**గణపురం ప్రజాజ్యోతి సెప్టెంబర్24:**
గణపురం మండల కేంద్రంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 4 వ రోజు గురువారం దుర్గామాతకు ప్రత్యేక పూజలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. అర్చకులు వినయ్ ఆధ్వర్యంలో అమ్మవారిని పట్టు వస్త్రాలతో ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం దుర్గామాత కాత్యాయని దేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. పూజా కార్యక్రమాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనగా అనంతరం అమ్మవారి భక్తులకు తీర్థప్రసాదాలను ఆశీర్వచనాలను అర్చకులు వినయ్ అందజేశారు.

## పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

**పిహెచ్ సి వైద్యాధికారిని డాక్టర్ అల్లూరి అనూష**

**అప్పయ్య పల్లి లో వైద్య శిబిరం**



**గణపురం ప్రజాజ్యోతి సెప్టెంబర్24:**
ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని గణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ అల్లూరి అనూష అన్నారు. బుధవారం మండలంలోని అప్పయ్య పల్లి గ్రామంలో వైద్యాధికారిణి అనూష ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 32 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. జ్వర పీడితులను గుర్తించి వారికి రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా జ్వర పీడితులు పెరుగుతున్నారని దగ్గు జలుబుతో బాధపడుతున్నారని అన్నారు. గ్రామాలలో ఇప్పటికే వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి చికిత్స అందిస్తున్నామని అనూష తెలిపారు. ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ వైద్య శిబిరంలో వైద్యురాలు నిహారిక సూపర్వైజర్ రాజేశ్వరి,మాజీ ఉపసర్పంచ్ పల్లెబోయిన సదయ్య ఏఎన్ఎం రజిత ఆశ పద్మ, సంధ్య లు పాల్గొన్నారు.

## దుర్గామాత పూజలు ప్రత్యేక పూజలు చేసిన

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**



**గణపురం ప్రజాజ్యోతి సెప్టెంబర్25:** భూపాలపల్లి నియోజకవర్గం గణపురం మండలం బుద్దారం గ్రామంలో శ్రీ పర్వతవర్ధిని రామలింగేశ్వర స్వామి ఆలయంలో భూపాలపల్లి శాసనసభ్యులు శ్రీ గండ్ర సత్యనారాయణ రావు దుర్గామాత పూజల్లో పాల్గొని ప్రజలు సుభిక్షంగా ఉండాలని ప్రత్యేక పూజలు చేశారు వారివెంట స్థానిక నాయకులు వున్నారు.

## నవదుర్గ వైభవంలో మహాలక్ష్మి అవతారంగా పూజలు

**గణపురం ప్రజాజ్యోతి సెప్టెంబర్25:**
గణపురం మండలం లోని ధర్మారావుపేట శ్రీ ఉమా మహేశ్వర ఆలయం లో దేవి శరన్నవరాత్రుల భాగంగా నాల్గవ రోజున గురువారం రోజునా నవ దుర్గ రూపాలలో ఒకటైన మహాలక్ష్మి రూపంలో అమ్మవారిని అలంకరణ చేసి అర్చకులు లంక కిషన్ శర్మ పూజలో కూర్చున్న దంపతులతో పూజ నిర్వహించడతో పాటు మహిళలచే సామూహిక కుంకుమ పూజ అభిషేకలు చేసారని నిర్వాహకులు శ్రీ ఉమా మహేశ్వర సేవ సమితి అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్ తెలిపారు. వచ్చిన భక్తులకు సంకల్పం చెప్పిఆశీర్వాదం ఇచ్చి అనంతరం తీర్థప్రసాదాలుతో ముగించారాని వారు తెలిపారు.



## సాదా బైనమా వెరిఫికేషన్ ప్రక్రియను పరిశీలించిన ఆర్డీవో



**జనగామ (కొడకండ్ల) సెప్టెంబర్ 25 (ప్రజాజ్యోతి) :**
మండలంలో సాదాబైనామ దరఖాస్తుల వెరిఫికేషన్ లో భాగంగా గురువారం రేగుల గ్రామంలో కొడకండ్ల తహసీల్దార్ కె. చంద్ర మోహన్ ఆధ్వర్యంలో జరుగుతున్న దరఖాస్తుల పరిశీలనను స్టేషన్ ఘన్పూర్ ఆర్డీవో డిఎస్ వెంకన్న సందర్శించి, సిబ్బందికి పలు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# రిజర్వేషన్లపై ఉత్కంఠ

**- కసరత్తు పూర్తి చేసిన అధికార యంత్రాంగం - కమిషనరేట్‌కు స్థానాల వారీగా జాబితా**

**- నెలాఖరులోగా స్థానిక ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం**

**వరంగల్, సెప్టెంబరు 25:** స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లపై ఆయా పార్టీల్లో, ఆశావహుల్లో ఉత్కంఠ నెలకొంది. రిజర్వేషన్ల వ్యవహారం ఎటూ తేలకపోవడంతో ఎన్నికలు వాయిదా పడుతూ వస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఎన్నికల నిర్వహణకు అధికారులు ఏర్పాట్లు చేస్తుండగా ప్రభుత్వం కూడా రిజర్వేషన్ల ఖరారుపై దృష్టి సారించింది. రెండు రోజులుగా ఈ వ్యవహారంపై అధికార వర్గాలు కసరత్తు చేస్తున్నాయి. రిజర్వేషన్లు ఖరారైతే నెలాఖరులోగా జడ్పీటీసీ, ఎంపీటీసీ, గ్రామ పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ వెలువడే అవకాశముందన్న ప్రచారం జరుగుతోంది. దీంతో ఆశావహులు తమకు రిజర్వేషన్లు అనుకూలిస్తాయో లేదోనని ఉత్కంఠతో ఎదురు చూస్తున్నారు.

**జిల్లాలో 385 పంచాయతీలు**

జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల పాలక వర్గాల పదవీ కాలం 2024 ఫిబ్రవరి 1న ముగిసింది. 16 నెలల నుంచి పంచాయతీలు ప్రత్యేక అధికారుల పాలనలో కొనసాగుతున్నాయి. జిల్లాలో ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు సైతం 2024 జూన్‌తో గడువు ముసిగింది. ప్రస్తుతం ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలను పునర్విభజన చేయగా ఈనెల 30లోగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలన్న హైకోర్టు ఆదేశాలతో ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. జిల్లాలోని 385 పంచాయతీలు, 3,536 వార్డులు అంతేస్థాయిలో పోలింగ్ స్టేషన్లు ఉన్నాయి. 205 ఎంపీటీసీ, 20 జడ్పీటీసీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించడానికి కసరత్తు జరుగుతోంది. పోలింగ్ రెండు విడతల్లో నిర్వహించడానికి నిర్ణయించారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బందిని ఎంపిక చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశించడంతో ఆ దిశగా అధికారులు కసరత్తు చేస్తున్నారు.

**ప్రధాన అడ్డంకి రిజర్వేషన్లే..**

స్థానిక సంస్థల ఎన్నికలు ఆలస్యమయ్యేందుకు రిజర్వేషన్ల వ్యవహారమే ప్రధాన అడ్డంకిగా మారింది. 2019 ఎన్నికల సందర్భంగా అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం 2018 గ్రామ పంచాయతీ చట్టాన్ని తీసుకువచ్చింది. ఈ చట్టం ప్రకారం జీపీల రిజర్వేషన్లు పదేళ్ల పాటు కొనసాగాలి. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక పంచాయతీరాజ్ చట్టాన్ని సవరించడంతో రిజర్వేషన్లు మారనున్నాయి. బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని నిర్ణయించడంతో ప్రభుత్వం రిజర్వేషన్లపై ఎలా ముందుకు వెళ్తుందో అనే ఉత్కంఠ నెలకొంది. ఎన్నికల్లో రిజర్వేషన్ విధానాన్ని ఖరారు చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. జడ్పీటీసీ, జడ్పీ చైర్మన్, ఎంపీటీసీ, ఎంపీపీ, సర్పంచ్, వార్డు సభ్యుల రిజర్వేషన్లపై అధికారులు కసరత్తు ప్రారంభించారు. సీఎస్ ఆదేశాలతో జిల్లాల వారీగా రిజర్వేషన్ల విధానం అమలు చేయడానికి ప్రయత్నిస్తున్నారు. బీసీలకు 42 శాతం, ఎస్సీ, ఎస్టీలకు 2011 జనాభా లెక్కల ప్రకారం రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో లాటరీ విధానంలో మహిళా రిజర్వేషన్లు ప్రకటించనున్నారు. ఇక షెడ్యూల్డ్ ఏరియాలో ఎస్టీ జనాభా ఆధారంగా రిజర్వేషన్లను కేటాయించి, వంద శాతం ఎస్టీ గ్రామ పంచాయతీల్లో సర్పంచ్‌లు, వార్డు సభ్యుల పదవులు వారికే రిజర్వే చేయనున్నట్లు అధికార వర్గాలు అంటున్నాయి. జిల్లా పరిషత్ కార్యాలయంలో రిజర్వేషన్ల ప్రక్రియపై కసరత్తు జరుగుతోంది. గ్రామ పంచాయతీలు, జడ్పీటీసీలు, ఎంపీటీసీల ఎన్నికలకు రిజర్వేషన్లను కేటాయించే బాధ్యతలను ప్రభుత్వం సంబంధిత అధికారులకు అప్పగించింది. ప్రభుత్వం ఇచ్చిన మార్గదర్శకాల మేరకు కేవలం ఒకటి, రెండు రోజుల్లోనే రిజర్వేషన్ల కేటాయింపు ప్రక్రియను పూర్తి చేసేలా అధికారులు పనిచేస్తున్నారు. ఈ మేరకు కలెక్టర్, అదనపు కలెక్టర్లు, పంచాయతీ, జడ్పీ అధికారులతో ఉన్నతాధికారులు ఇప్పటికే వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జడ్పీ చైర్మన్ స్థానాల రిజర్వేషన్లను రాష్ట్ర స్థాయిలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ ఖరారు చేయనున్నారు. జడ్పీటీసీ, ఎంపీపీ స్థానాల రిజర్వేషన్లను కలెక్టర్ కేటాయించనున్నారు. ఎంపీటీసీ, సర్పంచ్ స్థానాలను ఆర్డీవో ఖరారు చేయనుండగా, గ్రామ పంచాయతీ వార్డు సభ్యుల స్థానాల రిజర్వేషన్లను ఆయా మండలాల ఎంపీడీవోలు కేటాయించనున్నారు. పంచాయతీ, ప్రాదేశిక ఎన్నికల నిర్వహణకు వార్డుల వారీగా తుది ఓటరు జాబితా ఇప్పటికే పూర్తయింది. ఎన్నికల సంఘం ఎప్పుడు నోటిఫికేషన్ ఇచ్చినా ఎన్నికలు నిర్వహించేందుకు వీలుగా కసరత్తు పూర్తయింది. ఓటరు జాబితాతో పాటు పోలింగ్ కేంద్రాల గుర్తింపు, మ్యాపింగ్ పూర్తి కాగా బ్యాలెట్ బాక్సులతో పాటు బ్యాలెట్ పేపర్ ముద్రణకు అనుగుణంగా సిద్ధంగా ఉంచారు. ఎన్నికల సిబ్బందికి పలు విడతలుగా శిక్షణ సైతం ఇచ్చారు.